# "ఆదర్శమైన భర్త"

—బి. విద్యాసాగర్

ఇంటికి వచ్చిన భర్త ఆనందరావుతో, అతని భార్య సరోజ వుషారుగా "ఏమండోయ్! మాచెల్లెలు వొకవారం రోజులపాటు వుండటానికి మనింటికి వస్తోందండీ! శ్రీ కాలేజీ తెరుస్తారట! అందువలన యెక్కువ రోజులు వుండటానికి వీలులేదట!" అంది

"అలాగా! ఇంకా యేమిటి విశేషాలు!"

"మాఅమ్మ కూడా వుత్తరం వ్రాసింది. మా సుజాతకు పెళ్ళి చేయాలని మా నాన్నగారు సంబంధాలకోసం చూస్తున్నారట! కాని మా చెల్లెలు యిప్పుడప్పుడే పెళ్ళి చేసుకోనంటున్నదట! చదువు పూర్తిఅయ్యాక, వుద్యోగంలోచేరి, ఆపైన తనకు నచ్చినవాడు దొరికితే చేసుకుంటుందట! లేకపోతే లేదట!... ఏమిటో! మాఅమ్మకు దాని పెళ్ళి గురించి దిగులుపట్టుకుంది. ఈ వూరు వచ్చినప్పుడు, మా సుజాతకు కాస్తనచ్చచెప్పి, పెళ్ళికి వొప్పించమని ప్రాధేయపడుతూ వ్రాసింది అదేకవరులో మా నాన్నగారు కూడా వొక వుత్తరం వ్రాశారు. మాసుజాత ధోరణి గమనిస్తుంటే, దానికి పెళ్ళిఅంటే యేదో జైలులో పెట్టినట్లు, దాని స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు పోతాయనే భయంవున్నట్లు తెలుస్తోందని వ్రాశాను ఇలాంటి భయాలు పెట్టుకోవద్దని మా సుజాతకు నచ్చచెప్పి పెళ్ళికి వొప్పించమని కోరారు"

''బాగుందివరుస! నువ్వుచెపితే మీ చెల్లెలు వింటుందా!"

'అదే నా అనుమానం! దానికి మొగుడుఅంటే యముడు అనే అభిప్రాయంపోవాలి. అందాక దానికి పెళ్ళి కాదు'

'పెళ్ళికాకుండానే, కాబోయే భర్తను గురించి చెడుగావూహించుకోవడం పెళ్ళిఅయితే, స్వేచ్ఛ పోతుందనుకోవడం! బాగుందివరుస?' అన్నాడు ఆనందరావు.

'పోనీ వొకపనిచేద్దాము! మాచెల్లెలు యిక్కడవుండే వారం రోజులు మీరు నేనుచెప్పినట్లు నడచుకోండి దానితో దానికి పెళ్లిఅంటే భయంపోతుంది.'

'ఏమిటి, నేను నువ్వు చెప్పినట్లు నడచుకోవాలి!'

'కోపం తెచ్చుకోకండి! ఒక్కవారం రోజులుపాటు నేను చెప్పినట్లు మీరు వింటున్నట్లు నటించండి, చాలు! మా సుజాతకు పెళ్ళిచేసుకోవాలని బుద్ధిపుడుతుంది. మీకు పుణ్యంవుంటుంది. ఈ చిన్న సహాయంచేయలేరా?'

'సరేకానీ, తప్పుతుందా' అన్నాడు ఆనందరావు.

నాలుగు రోజులు తర్వాత సుజాత వచ్చింది ఆనందరావు భార్య 'ఆజ్ఞ' ప్రకారం (లేక కోరినమీదట) స్టేషన్‌కు వెళ్ళి ఆమెను రిసీవ్ చేసుకున్నాడు. బావగారు స్టేషన్‌కి వచ్చినందుకు సుజాత సంతోషించింది. ఫరవాలేదు! అక్కయ్య చెప్పినమాటవింటున్నాడు అని మనస్సులో అనుకుంది.

ఇంటికి వచ్చాక, సరోజ భర్తతో ఏమండోయ్! మార్కెట్‌కు వెళ్ళి కూరలు తీసుకురండి అంది.

"నేనింకా స్నానం చేయలేదు. తర్వాత వెళ్తాను" అన్నాడు ఆనందరావు.

"అదేమి కుదురదు! ఇప్పుడు కావాలి వంటచేయడానికి...మళ్ళీ వచ్చాక స్నానం చేయవచ్చు!" అంది సరోజ.

"తప్పుతుందా! దేవిగారిఆజ్ఞ!" అన్నాడు ఆనందరావు కూరలసంచీ తీసుకుని బయటకుపోతూ

ఆనందరావు మార్కెట్‌కివెళ్ళి కూరలు తీసుకువచ్చాడు. ఇంటికి రాగానే సరోజ "ఏమండోయ్! మాచెల్లెలు నిన్న యెప్పుడు తిన్నదో అన్నం! దానికి ఆకలివేస్తున్నట్లుంది కాస్త రెండు ప్లేట్లు ఇడ్లీ పట్టుకురండి హోటలుకు వెళ్ళి" అంది.

"సరే కాని, తప్పుతుందా!" అంటూ హోటలుకు వెళ్ళి ఇడ్లీలు పట్టుకువచ్చాడు. అప్పటికి 9-15 గం॥ అయింది. గబగబా స్నానం చేసి, భోజనం చేశాడు. ఆఫీసుకు వెళ్తుంటే, సరోజ ''కాస్త ఈకార్డు పోస్టుచేస్తారా!" అంది ఆనందరావుకు భార్య ధోరణి బాధ కలిగిస్తున్నా. ''సరే! అలాగే!" అంటూ చిరునవ్వుతో తీసుకున్నాడు.

''ఏమండోయ్ ! సాయంత్రం ఆఫీసునుంచి త్వరగా రండి! సిని

[తరువాయి 16వ పుట]

(9వ పుట నుండి)

మాకు కానీ. షికారుకు కానీ వెళ్దాము" అంది.

"వీల్లేదు" అని కోపంగా అందామనుకుని, మళ్ళీ చిరునవ్వుతో 'ఓ యస్! అలాగే!' అన్నాడు.

బావ చాలా మంచివాడు!" అనుకుంది సుజాత మనస్సులో, యిదంతా నటన అని తెలియక సాయంత్రం పెందరాడే యింటికి వచ్చాడు, ఆవేళ బజారుకు భార్య, మరదలును వెంట పెట్టుకువెళ్ళి, చెరొక చీర కొన్నాడు. సరోజ రెండు జాకెట్ గుడ్డలు. టవల్స్, దిండు గలీబులు, కర్టెన్సు. పిల్లలకు గుడ్డలు అవి కొంటుంటే, ఆనందరావుకు కోపం వచ్చినా, భార్యకు చెప్పినమాట వింటానని వాగ్దానం చేశాడు కనుక నోరు మూసుకు పూరుకున్నాడు. అప్పటికి సుజాతకు వినపడకుండా, భార్యతో "ఏమిటి! ఇప్పుడు యివన్నీ యెందుకు! దండుగ" అన్నాడు, "ఇవన్నీ అవసరం అయినవే! ఇప్పుడు డబ్బుకు యిబ్బంది లేదుకదా! అని కొన్నాను. కోపం వచ్చిందా!" అంది, లేదులే! అన్నాడు చిరునవ్వుతో.

సుజాత వున్న వారంరోజుల్లో. సరోజ యేమిచెప్పినా కాదనకుండా చెప్పినమాట వింటున్నాడు ఆనందరావు. 'బావ చాలామంచివాడు! అక్కయ్య చెప్పినమాట వింటున్నాడు ఇలాంటి వాడిని పెళ్ళి చేసుకుంటే, తనస్వేచ్ఛ, స్వాతంత్ర్యానికి అంతరాయం కలుగదు అనే అభిప్రాయం కలిగింది సుజాతకు ఆవారంరోజుల్లోనూ మూడు సినిమాలకు సకుటుంబ సమేతంగా ఆనందరావు వెళ్ళాడు. భార్యా, భర్తలు చాలా అన్యోన్యంగా వున్నారు (కనీసం ఆ వారంరోజులు నటించారు). సుజాత బయలుదేరే రోజున "ఏమే! చదువు పూర్తి కాగానే పెళ్ళి చేసుకుంటావా! నాన్న, అమ్మ నీపెళ్ళి గురించి దిగులు పడుతున్నారు అంది సరోజ చదువు కానీ. తరువాత ఆలోచిద్దాము. నాకు నచ్చినవాడు దొరకాలిగా! అంతా బావలాగావుంటారేమిటి? అంది. సరోజ, ఆనందరావు తన శ్రమ వృధా అయిందని బాధ పడ్డాడు.

---

(10వ పుట నుండి)

వాడిపోయిన రెడ్ రోజ్‌తో, నీరసంగానవ్వే రెడ్ రోజ్‌ని పోల్చుకుంటూ నవ్వుకున్నాను, నీరసంగా!

నీ దీనమైన చూపులకు నా సుకుమార హృదయం తల్లడిల్లుతోంది. ఎందుకలా విచారంగా వున్నావ్? నీ హృదయాన్ని కాల్చే ఆవ్యధయేమిటో చెప్పకో, నాతో, సానుభూతి చూపించి నీవ్యథ శాంతింపజేస్తాను. చెప్పు రెడ్ రోజ్! చెప్పు."

రెడ్ రోజ్ నీరసంగా నవ్వింది!

కుతూహలంగా చూశాను.

రెడ్ రోజ్ గతాన్ని తిరగవేస్తోంది–

పాపారావు పరమ కిరాతకుడు. పాపారావు లాంటి కాముకులు, ప్రేమికులకే కాదు; నిత్యంరామా! కృష్ణాఅనుకోంటూ జీవితాలు వెళ్ళబుచ్చే వైవభక్తులకు సైతం నాబోటి అబలలంటే అలుసు. వాళ్ళ ఆనందానికి, స్వార్థానికి మమ్మల్ని బలి తీసుకోడానికి యేమాత్రం వెనుకాడరు ఇప్పుడు నువ్వుమాత్రం... నా జీవిత చరిత్రకాదు, ఇప్పుడు నేను చెప్పబోయేది. మా జాతికి జీవిత చరిత్రలుండవు, మీ జాతిలా. నాలో మూర్తీభవించిన కళావిహీనత, అర్ధ్రితల వెనకనున్న మూల కారణాన్ని ఒకటి రెండుసంఘటనల్ని వివరించ దలచుకున్నాను. ఆయాసంఘటనలకు నేను పొందిన బాధ, ఆవేదన నీకు విచిత్రంగానూ, అర్ధరహితమైందిగానూ తోచవచ్చుగాక. ఔనుమరి, మాకూ హృదయాలుంటాయనీ, మాకూ అనుభూతు లుంటాయనీ తెలుసుకున్న వాళ్ళు యెందరున్నారు, మీలో!

మబ్బుల్ని చీల్చుకోని బయట కొచ్చేడు, మిట్ట మధ్యాహ్న భానుడుతోటలో, నాగమల్లి చెట్టు నీడలో, మానవేంద్ర నాథరాయ్ నవ్యమానవవాదాన్నిగూర్చి చర్చించుకుంటున్నారు, నాగరాజు అతని మిత్రులు వాళ్ళకి, కొంచెంయెడంగా మల్లెపందిరికి దగ్గరగా నేను ఆ కబుర్లువింటూ,

తోటలో యేదో పని చేస్తుంటున్న పాపారావు నాకేసి చూస్తున్నాడు మధ్యమధ్య అతని యెరుపెక్కినకళ్ళు, వాడియైనచూపులు నా శరీరాన్ని జలదరింప చేశాయి.

నాకు బాగా తెలుసు, పాపారావ్ సంగతి, నా చిన్నతనంనించీ చూస్తున్నాను, అదేతోటలో పాపారావుని, నాబోటి అబలల జీవితాలతో చెలగాట మాడతాడు, నిర్దాక్షిణ్యంగా నలిపినేలపాలు చేస్తాడు. నేను అనుకొనిభయపడ్డట్లే కొదమ సింహంలా అడుగులువేస్తూ వొచ్చేడు, నా దగ్గరకు, గట్టిగా మూసేసుకున్నాను కళ్ళు, అతని

[19వ పుట నుండి]